తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, ఫిబ్రవరి 10, 2025 | సంపుటి-1 సంచిక-60 పేజీలు -09
The Largest Readers Local Digital

## చెరువు ఒక్కటే..
# రెండు రకాల పంటలు!

- సిరులు పండిస్తున్న తుర్కపల్లి పటేల్‌చెరువు
- చెరువు అంతా పట్టా భూమి
- ముంపు భూముల్లో ఆరుతడి పంటలు
- నీళ్లుంటే కొందరికి.. నీళ్ళు లేకుంటే మరికొందరికి ఆదాయం

చెరువు నిండితే రైతులకు ఆనందమే.. కానీ ఓ గ్రామంలో చెరువు ఎండితే కొందరు రైతులకు ఆనందం... ఒకే చెరువుపై రెండు రకాల రైతులు పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. ఎక్కడైనా చెరువు శిఖం భూమి ఉంటుంది.. కానీ ఇక్కడ చెరువంతా పట్టా భూమి.. ఈ చెరువు నిండి అలుగు పారితే నాలుగు చెరువులు నిండుతాయి..ఆ చెరువు పేరే పటేల్ చెరువు. ఈ చెరువు వల్ల రెండు రకాల రైతుల బతుకుదెరువుకు కల్పతరువుగా మారింది.. చెరువు ఒక్కటే కానీ ఇద్దరు రైతులను కాపాడు తోంది.. పటేల్ చెరువుపై సిరి ప్రత్యేక కథనం..

\- నారాయణఖేడ్, (సిరిన్యూస్)

వివరాలు 9 లో





### ప్రణాళికతో చదివితే..
# విజయం పదిలం

3

- మెరుగైన ఫలితాల కోసం పాఠశాలలో ప్రత్యేక తరగతులు
- విద్యార్థులు సమయాన్ని సద్విని యోగం చేసుకోవాలి
- ఉత్తమ ఫలితాలను సాధించడానికి విద్యార్థులు కసరత్తు

సిరి న్యూస్ / గుమ్మడిదల

విద్యార్థుల జీవితాలను మలుపు తిప్పే పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి ఈ క్రమంలో పరీక్షల్లో సత్తా చాటడానికి విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ఇప్పటినుంచి కసరత్తు ప్రారంభించారు. పాఠశాల వేళలకు భిన్నంగా ఉదయం సాయంత్రం వేళలో పాఠశాలల్లో అదనంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. ఉత్తమ ఫలితాల సాధనకోసం కోసం విద్యార్థులుకు సిరి న్యూస్ ప్రత్యేక కథనం.



సిరి ఎఫెక్ట్

# పేదలకే భూమి దక్కాలి

- లేదంటే ధర్నాలు చేపడతాం
- ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలి
- కబ్జాకు రియల్ వ్యాపారుల యత్నం
- ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- సీపీఎం నాయకులు మల్లేశం
- కాసాల భూమిపై స్పందించిన సీపీఎం


9



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాల్సిందే
- దొంగ సర్వే చేసి బీసీ జనాభాను తగ్గించారు
- బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి
- తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టుపెట్టిన రేవంత్ రెడ్డి
- భూమాత పేరుతో నేతల భూమేత..
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

4



# నేటితో ముగియనున్న ఎమ్మెల్సీ నామినేషన్ల గడువు

- ఇప్పటి వరకు 85 నామినేషన్లు దాఖలు
- వెల్లడించిన ఎన్నికల సంఘం అధికారులు

4

# డంప్ యార్డ్ మాకొద్దు

### ఐదవ రోజు కొనసాగిన నిరసనలు

- నల్లవల్లిలో మహిళల ఆందోళన
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు, గ్రామాల్లో ర్యాలీలు

2





### మద్యం సీసాల కంపులో
# కేజ్రీవాల్ !

- ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపారు
- కాంగ్రెస్‌కు ఇక గుండు సున్నానే..
- త్వరలోనే కాంగ్రెస్ ముక్త్ భారత్
- దక్షిణ భారతే బీజేపీ లక్ష్యం
- ఎమ్మెల్సీలను గెలిపించుకుని సత్తా చాటుదాం

4

# డంపింగ్ యార్డ్ మాకొద్దు

## మండలంలో ఐదవ రోజు కొనసాగిన నిరసనలు

- నల్లవల్లిలో ఆందోళనలో పాల్గొన్న మహిళలు
- గళమెత్తని ఎమ్మెల్యే, ఎంపీ, పార్టీల ఇంచార్జిలు..
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు, గ్రామాల్లో ర్యాలీలు

**గుమ్మడిదల మండలంలో ఎక్కడ చూసిన ప్రతి నోట డంపింగ్ యార్డ్ డంపింగ్ యార్డ్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయమే చర్చనీయాంశంగా మారింది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల గ్రామాలలో కలుషిత వాతావరణం ఏర్పడుతుందన్న ఉద్దేశంతో గుమ్మడిదల మండల ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం మాత్రం కనిపించడం లేదు. డంపింగ్ యార్డ్ లో పనులు మాత్రం జెసిబిల సహాయంతో చదును చేస్తూ పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రధాన కూడలి వద్ద పోలీసుల పహారా మాత్రం అలానే కొనసాగుతుంది గ్రామాలలో మాత్రం ఆందోళన విరమించడం లేదు ఏ గ్రామంలో పోయి చూసిన డంపింగ్ యార్డ్ పైన ఆందోళన చేపట్టిన ఉన్నారు.**

- గుమ్మడిదల రూరల్, సిరి న్యూస్



### ర్యాలీలు, వినతి పత్రాలు..

ఐదవ రోజు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా మండల కేంద్రమైన గుమ్మడిదలతో పాటు నల్లవల్లి కొత్తపల్లి మంబాపూర్ దోమడుగు గ్రామాలలో జేఏసీలను ఏర్పాటు చేసుకొని గ్రామంలో ర్యాలీలు తీసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలను సమర్పిస్తున్నారు. గుమ్మడిదలలో ర్యాలీ జరిగినంత సేపు పోలీసులు వెంబడి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల జేఏసీ చైర్మన్ సిమ్ముల జైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, కాళ్ళ కంటి రవీందర్ రెడ్డి,పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోర్చుగారి శ్రావణ్ రెడ్డి, లోకల్ సందీప్ రెడ్డి, కాశబోయిన ఆంజనేయులు, బండాల అనిల్ కుమార్, సంజీవరెడ్డి, మొగులయ్య, సదానంద రెడ్డి ,మంబాపూర్ నుండి శ్రీనివాస్ దయానంద్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



### గళమెత్తని ఎమ్మెల్యే, ఎంపీ, పార్టీల ఇంచార్జిలు..

ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ విషయమై ఐదు రోజులుగా మండల ప్రజలు ఆందోళన చేస్తున్న పటాన్చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ , ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి నీల మధు, బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు మాత్రం మండల ప్రజల పైన స్పందన కరువైంది. ఎన్నికల సమయంలో మండల ప్రజలు గుర్తుకొచ్చిన విషయం అందరికీ తెలుసు కానీ ప్రజలకు సమస్య వచ్చిన సందర్భంలో గలమెత్తి ఎందుకు ముందుకు రావడం లేదని మండల ప్రజలు వారిని ప్రశ్నిస్తున్నారు. గ్రామాల ప్రజలు గత ఐదు రోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే ఎంపీ, పార్టీల ఇంచార్జిలు మాత్రం ఇటు చూసిన పాపాన పోవడం లేదు. అంటే మండల ప్రజల సమస్యలు వారికి అవసరం లేదన్న విషయం అందరికీ అర్థమయిపోతుంది. గ్రామాలలో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న బడా నాయకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. మండల ప్రజలు ఏమైపోయినా మాకు పర్వాలేదు అనుకుని ఉండిపోతున్నారు.

### మేడలమ్మ తల్లికి పూజలు..

ప్యారా నగర్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ పనులను వెంటనే నిలిపివేయాలని అడవి ప్రాంతంలో వెలసిన మేడాలమ్మ తల్లికి నల్లవల్లి యువకులు పూజలు చేశారు డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల వచ్చే వాసన వల్ల మేడాలమ్మ తల్లి ఆలయ వద్దకు వచ్చి భక్తులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని దయతలిచి అమ్మవారు పనులను నిలిపివేసే విధంగా దయ చూపాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మ దయవల్ల డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేస్తే ప్రత్యేక పూజలు చేస్తామని అమ్మవారిని వేడుకున్నారు.



---

# జోరుగా గుట్కా దందా!

- ఉమ్మడి జిల్లాలో అమలుకాని నిషేధం
- పొరుగు రాష్ట్రాల నుంచి సరఫరా
- చేతులు మారుతున్న కోట్ల రూపాయలు
- నిద్రావస్థలో పోలీసులు
- నిఘా పెడితేనే అడ్డుకట్ట





(ప్రత్యేక ప్రతినిధి- సిరిన్యూస్)

ప్రజారోగ్యాన్ని పాడు చేస్తున్న గుట్కా మహమ్మారిపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది.

గుట్కా, పాన్ మసాలతో యువత క్యాన్సర్ భారిన పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కట్టడికి చర్యలు మొదలు పెట్టింది. అయితే గుట్కా దందాలో రాటుదేలిన కొందరు గత కొన్నేళ్ళుగా ఉమ్మడి మెదక్ జిల్లాకు పొరుగునే ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తీసుకువచ్చి దందా సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేగాకుండా మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో ఈ దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. పెద్ద ఎత్తున అక్రమంగా గుట్కా, గంజాయి దందా పోలీసుల అండదండలతోనే కొనసాగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ దందాలో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్లు సమాచారం. దశాబ్ధాల కాలంగా గుట్కా దందాలో అడ్డగోలుగా సంపాదించిన వారున్నారు. అలాంటి వారు దందాను అంత సులువుగా వదిలేసే అవకాశం లేదు. వారిని కట్టడి చేయాలంటే గట్టి నిఘా ఉండాల్సిందే. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు గుట్కా పెద్ద ఎత్తున సరఫరా అవుతోంది.

### బానిసలుగా మారుతున్న యువత...

కొందరికి పొద్దున లేచింది మొదలుకొని పడుకునే దాకా నోట్లో గుట్కా ఉండాల్సిందే. ముఖ్యంగా యువత గుట్కాకు అలవాటు పడుతున్నారు. గుట్కా లేకుంటే జీవించలేమనేంతగా తయారవుతున్నారు. గుట్కాకు బానిసలైన వారు దానికోసం ఎంతైనా ఖర్చు చేస్తుంటారు. చాలామంది గుట్కా తినడం మూలంగా నోటి క్యాన్సర్ భారిన పడుతున్నారు. అయినా మానివేయలేక పోతున్నారు. ప్రభుత్వం గుట్కాను పూర్తి స్థాయిలో నిషేధించడంతో వారిలో అలజడి మొదలైంది. అయితే డబ్బులు ఎక్కువ ఖర్చు చేస్తే దొరుకుతాయన్న భరోసాతో ఉన్నారు. గుట్కాతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటు దరలవాట్లను మానిపించేందుకు డీ అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

### నిరంతర నిఘా అవసరం..

పొరుగు రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా ఉమ్మడి జిల్లాకు గుట్కా, పాన్ మసాలాలను తీసుకువచ్చేందుకు అవకాశం ఉంది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, కర్ణాటక రాష్ట్రంలోని బీడర్ ప్రాంతం నారాయణ ఖేడ్, జహీరాబాద్ నుండి సంగారెడ్డి, మెదక్ జిల్లాకు రాకపోకలు ఉన్నాయి. ఈ ప్రాంతాల ద్వారా అక్రమంగా గుట్కా దందా గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతుంది. గతంలో గుట్కా ముఠా టేక్మాల్, బొడ్మట్పల్లి ప్రాంతంలో దొరికినప్పుడు భారీ ఎత్తున గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నాగ్‌పూర్ జాతీయ రహదారిపై తూప్రాన్ వద్ద పలుమార్లు గుట్కా తరలిస్తున్న వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో ఈ దందా జోరుగా సాగుతున్నట్లు సమాచారం. దందా కొనసాగించే వ్యాపారులు పోలీసులను సమన్వయం చేసుకుంటూ యధేచ్ఛగా సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా ప్రధాన చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెంచితేనే గుట్కా దందాను కట్టడి చేయవచ్చు.

# ప్రణాళికతో చదివితే.. విజయం పదిలం



- మెరుగైన ఫలితాల కోసం పాఠశాలలో ప్రత్యేక తరగతులు
- విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఉత్తమ ఫలితాలను సాధించడానికి విద్యార్థులు కసరత్తు

**విద్యార్థుల జీవితాలను మలుపు తిప్పే పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి ఈ క్రమంలో పరీక్షల్లో సత్తా చాటడానికి విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ఇప్పటినుంచి కసరత్తు ప్రారంభించారు. పాఠశాల వేళలకు భిన్నంగా ఉదయం సాయంత్రం వేళలో పాఠశాలల్లో అదనంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం కోసం విద్యార్థులుకు సిరి న్యూస్ ప్రత్యేక కథనం.**

**- సిరి న్యూస్/ గుమ్మడిదల**

మార్చి 21 నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం కోసం గుమ్మడిదల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి విద్యార్థులు కసరత్తు చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం పాఠశాల సమయానికి గంట ముందు సాయంత్రం పాఠశాల సమయం అనంతరం గంట పాటు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి చదివిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని చదువుతున్నారు. గుమ్మడిదల మండలంలోని 7 ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. రోజుకు ఒక సబ్జెక్ట్ టీచర్ అందుబాటులో ఉండి పాఠ్యాంశాల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ ఫలితాల సాధనకై విద్యార్థులు ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారు. ప్రీ ప్రైమరీ ఫైనల్ పరీక్షలలో ప్రతిభ కనబరిస్తే పబ్లిక్ పరీక్షలను నిర్భయంగా ఎదుర్కొనవచ్చని గుమ్మడిదల మండలం ప్రభుత్వ పాఠశాల సబ్జెక్టుల ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉదయం సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి అత్యున్నత ఫలితాలు సాధించడానికి కసరత్తు చేస్తున్నారు గత సంవత్సరం రిజల్ట్ ను దృష్టిలో ఉంచుకొని ఈసారి మంచి ఫలితాలను సాధించడానికి పోటీ పడుతున్నారు.

## ప్రణాళికా పరంగా తరగతులు..

విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువాలన్న లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు ముందుకు సాగుతున్నారు. ఈ ప్రత్యేక తరగతులను ఉదయం సాయంత్రం సమయంలో నిర్వహిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. మాదిరి ప్రశ్న పత్రాలను రూపొందించి సాధన చేస్తున్నారు. పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలంటే ముందస్తు ప్రణాళిక ఎంతో అవసరం. పరీక్షలకు తక్కువ సమయం ఉండడంతో ఇప్పటివరకు చాలా పాఠశాలలో సిలబస్ పూర్తయింది. గతంలోలాగే మంచి ఫలితాలు సాధించాలని లక్ష్యంతో విద్యార్థులను ప్రణాళికా బద్ధంగా పరీక్షలకు సంసిద్ధం చేస్తున్నారు.



### ప్రసాద్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు బొంతపల్లి:



విద్యార్థులు ప్రతి అధ్యాయము నందలి ఈ కాన్సెప్టులను మైండ్ మ్యాపింగ్ ద్వారా సాధన చేసినచో ఇచ్చిన లెక్కలకు సమాధానములు ఖచ్చితముగా సులభముగా రాయుటకు గుర్తుండును. అధ్యాయముల వారీగా సూత్రములు వాటి ఉపయోగం ప్రయోగించు విధములను వరుస క్రమంలో రాసుకొని గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా వాస్తవ సంఖ్యలు సమీతులు బహుపదులు రెండు చరరాశుల్లో రేఖీయ సమీకరణాల జత నిరూపక రేఖాగణితం సంఖ్యాక శాస్త్రము సంభావ్యత త్రికోణమితి అనువర్తనాలు ఉత్తములకు స్పర్శ రేఖలు మరియు చేదన రేఖలు అనే అధ్యాయంలో యందు దృష్టి పెట్టి లెక్కలు సాధన చేసినచో కనీస గ్రేడ్ లో ఉత్తీర్ణతకు అవకాశం కలదు.

## విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం..



పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సాయంత్రం సమయంలో అల్పాహారం అందించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలో అల్పాహారం అందజేస్తారు. అందులో భాగంగా ఒక విద్యార్థికి 15 రూపాయల చొప్పున ఖర్చు చేస్తుంది. ప్రతిరోజు ఉడకబెట్టిన పెసర్లు, పల్లీలు బెల్లం, చిరుధాన్యాలతో చేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఉడకబెట్టిన బొబ్బర్లు, ఉల్లిపాయ పకోడీ, ఉడకబెట్టిన శనిగలతో రోజు ఒక రకం ఇవ్వాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.



### కేసీ శ్రీనివాస శర్మ(తెలుగు ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాల గుమ్మడిదల)



విద్యార్థులు తెలుగు సబ్జెక్ట్ సారాంశమును అర్థం చేసుకోవాలి. తెలుగులో పద్యానికి అర్థాలు భావాలు రాయాల్సి ఉంటుంది. నక్షత్రం గుర్తు గల పద్యాలను వాటి ప్రతిపదార్థాలను కంఠస్థం చేయాలి. తెలుగు పాఠ్య పుస్తకంలోని అన్ని పాఠాలను ఒకసారి క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుంటే కవి పరిచయానికి సంబంధించిన ప్రశ్నలకు లఘు సమాధాన ప్రశ్నలకు సృజనాత్మక ప్రశ్నలకు సమాధానాలు సులభంగా రాయగలుగుతారు. సృజనాత్మక ప్రశ్నలకు సమాధానాలు రాసేటప్పుడు పోలికలు ఉపమానాలు ఉపయోగించాలి. సంభాషణ ప్రశ్నకు సమాధానాలు.

### జిన్న నాగలక్ష్మి, విద్యార్థిని, ఉన్నత పాఠశాల, గుమ్మడిదల



సందేహాలు నివృత్తి ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నాం బృందాలుగా చర్చలు నిర్వహించడం వల్ల పాఠ్యాంశంలోని సందేహాలు నివృత్తి అవుతున్నాయి పరీక్షల సమయం దగ్గర పడడంతో కష్టపడి చదువుతున్నాం ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి సలహాలు అందించడంతో పాటు ప్రోత్సహిస్తున్నారు.

# చెరకు తోటలో చెలరేగిన మంటలు

- 14 ఎకరాల్లో దగ్ధమైన పంట

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9 సిరి న్యూస్:** చెరకు తోటలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో పంట పూర్తిగా కాలిపోయిన ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ముద్దాయిపేట గ్రామ శివారులో 14 ఎకరాల్లో చెరకు పంట దగ్ధమైంది. స్థానికులు అందించిన సమాచారంతో ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. సుమారు రూ.8 లక్షల విలువైన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు లింగమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.



# ఘోర రోడ్డు ప్రమాదం

**మెదక్ టౌన్ ఫిబ్రవరి 10 (సిరి న్యూస్)** మెదక్ పట్టణ శివారులో గల వెంకటేశ్వర గార్డెన్స్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని సుమారుగా 50 మీటర్లు లాకెళ్లినట్లు పేర్కొన్నారు.రాత్రి సమయంలో చీకటి ఉండడంతో అటుగా వెళుతున్న వాహనదారులు శవాన్ని గుర్తించక వ్యక్తి పైనుంచి వాహనాలు వెళ్లడంతో వ్యక్తి బాడీ నుజ్జు నుజ్జు గా గుర్తుపట్టని స్థితిలో ఉంది.మృత దేహాన్ని మెదక్ పట్టణం పతేనగర్ కు చెందిన అబ్దుల్ రహీం గా గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న హవేలీ ఘనపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.రహదారి వెంట సీసీ కెమెరాల ఆధారంగా వాహనం పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.మృతదేహం ముక్కలు ముక్కలుగా పడి వుండడంతో పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్లడానికి కూడా వీలుకాని స్థితిలో ఉండడం వల్ల, ఘటన స్థలంలోనే శవ పంచానామ నిర్వహించినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# నల్లూరు మల్లన్న జాతరకు ఆహ్వానం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 9 సిరి న్యూస్** జిన్నారం మండలంలోని నల్లూరు గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంకు సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్దన్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. ఈనెల 11 నుంచి 13 వరకు యాదవ సంఘం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతరను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు భీమ్ రావు, యాదవ సంఘం పెద్దలు గొల్ల పెద్ద పాండు యాదవ్, శంకరయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, దుర్గయ్య యాదవ్, రాజు యాదవ్, బాలేష్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాల్సిందే
- దొంగ సర్వే చేసి బీసీ జనాభాను తగ్గించారు
- బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి
- ఏ ఒక్క కులానికి న్యాయం చేయని కాంగ్రెస్
- తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టుపెట్టిన రేవంత్ రెడ్డి
- భూమాత పేరుతో నేతల భూమేత..
- కేంద్రం రాష్ట్రానికి గుండుసున్నా ఇచ్చింది
- మాజీ మంత్రి హరీశ్‌రావు



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**సిద్దిపేట, ఫిబ్రవరి 9 సిరి న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ సభ్యులకు ఎమ్మెల్యే హరీష్ రావు గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ఈ ఫంక్షన్ హాల్‌కు వచ్చే డబ్బులను పేద విద్యార్థుల చదువులకు ఖర్చు చేయాలి. కేసీఆర్ ఉన్నప్పుడు యాదవుల గొప్పతనం అసెంబ్లీలో చెప్పారు. యాదవులకు ఎన్నో ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. గొర్రె పిల్లలు ఇవ్వకుండా డీడీలు కూడా వాపస్ ఇచ్చారని హరీశ్‌రావు మండిపడ్డారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి. దొంగ సర్వే చేసి, బీసీ జనాభాను తగ్గించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇవ్వాలి. ఏ ఒక్క కులానికి న్యాయం చేయలేదు.. 42 శాతం రిజర్వేషన్ తెచ్చిన తర్వాతనే ఎన్నికలు పెట్టాలి. ఓట్లు మాత్రం అందరివి కావాలి..బీసీలకు మాత్రం అన్యాయం చేయాలన్నట్టు కాంగ్రెస్ నీతి ఉంది. బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి. ఢిల్లీలో కేంద్ర బడ్జెట్‌లో గుండు సున్నా ఇచ్చారని హరీశ్‌రావు విమర్శించారు.రేవంత్ రెడ్డి తెలంగాణలో దోచుకొని ఢిల్లీకి పంపుతున్నడు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ రేవంత్ రెడ్డికి దొరకడం లేదు. కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవం నిలబెట్టారు.. రేవంత్ రెడ్డి తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూమాత.. భూమేత అయింది. భూముల వ్యవహారానికి సంబంధించి మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య గొడవలు జరుగుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు.

# మద్యం సీసాల కంపులో కేజ్రీవాల్!

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 (సిరి న్యూస్)** హస్తిన రాజకీయాల్లో రంగు, రుచి, వాసన మారిపోయిందని.. కల్వకుంట్ల కవితతో కలిసి లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుని ఆప్ పార్టీ ఢిల్లీలో బీజేపీ గాలికి కొట్టుకు పోయిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఆదివారం నాడు పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ....అన్నా హాజారే దీక్ష నుండి పుట్టిన అప్ మద్యం సీసాలు అమ్ముకొని రూ.50కోట్లతో శేష్ మహల్ కట్టుకొని విలాసాకు పాల్పడిందని తెలిపారు. సాదాసీదాగా కనిపించే కేజ్రివాల్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలను మోసం చేసారని ఢిల్లీ ప్రజలు ఆప్ ను ఇంటికి పంపారని అన్నారు. దేశంలో కేవలం బీజేపీ కే భవిష్యత్తు ఉందని మోడీ హయాంలో కేవలం మూడు అడుగుల దూరంలో కాంగ్రెస్ విముక్త దేశంగా మారనుందని, ప్రస్తుతం దక్షిణ భారతే లక్ష్యంగా బీజేపీ ముందుకు దూసుకుపోతుందన్నారు. ఢిల్లీలో వరుసగా గడిచిన మూడు పార్లమెంట్ ఎన్నికల్లో అన్నీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా, కాంగ్రెస్ కు మీగిలింది కేవలం గాడిద గుడ్డేనని ఏద్దేవా చేశారు. అవినీతి మరక లేకుండా కేవలం రెండు సీట్లతో మొదలైన బీజేపీ ప్రస్థానం వరుసగా మూడు సార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. 125 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ కథ ఇక ముగిసిందని, డబుల్ ఇంజన్ సర్కార్ తోనే దేశం, రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమన్నారు. మోడీ అకుంటిత ప్రభుత్వ పాలనలో ఆర్టికల్ 370, రామమందిర నిర్మాణం



వంటి ఎన్నో జటిల సమస్యలకు దిశా నిర్దేశం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయ్యిందని అప్పటినుండి ఇప్పటి వరకు దాదాపు 8000 వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయితే ఇప్పటికి ఒక్కరిని రిలీవ్ చేయలేని దుర్భర స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కనీసం ఇప్పటికి ఒక్క డీఏ కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుస్తే రాబోయే స్థానిక సంస్థగత ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు కనీసం ఎమ్మెల్సీ అభ్యర్థులు కరువయ్యారని ఆ పార్టీ పని అయిపోయిందన్నారు. విద్యావంతుల చూపు బీజేపీ వైపు ఉందని ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమదే గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, రామ్మోహన్, విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, పంజా విజయ్, ఎక్కలదేవి మధుసూదన్, శ్రీనివాస్, రాజు, నల్లాల విజయ్, బెండే వీణా తో పాటు బూత్ స్థాయి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు

- ఇప్పటివరకు 85 నామినేషన్లు దాఖలు
- వెల్లడించిన ఎన్నికల సంఘం అధికారులు

**మెదక్, ఫిబ్రవరి 9 సిరి న్యూస్:** కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ (పట్టభద్రులు, టీచర్స్) నియోజకవర్గాలకు, నల్లగొండ-ఖమ్మం-వరంగల్ (టీచర్స్) నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల గడువు సోమవారంతో ముగియనున్నది. ఫిబ్రవరి 3న ప్రక్రియ మొదలుకాగా ఇప్పటివరకు మూడు నియోజకవర్గాల్లో మొత్తం 85 నామినేషన్లు దాఖలయ్యాయి. శని, ఆది వారాలు సెలవుదినాలు కావడం, సోమవారం గడువు ముగియనుండడంతో పెద్దసంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నదని ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు.

# కార్మికులను బెదిరిస్తే సహించేది లేదు



- కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే సమ్మెలోకి వెళ్తాం..

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్) :** మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు అడుగుతే మున్సిపల్ అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని కార్మికులను బెదిరిస్తే సహించేది లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం స్థానిక ఐబిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులు నెల నెలా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న మాకు వేతనాలు ఇవ్వాలని అడిగిన పాపానికి మున్సిపల్ అధికారులు కార్మికులపై దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని ఆయన అన్నారు. కార్మికులకు వేతనాలు రానిపక్షంలో సమ్మెలోకి దిగుతామని ఆయన మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు. గత 6 నెలల కాలంలో మున్సిపల్ అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. అందులో మున్సిపల్ అధికారులు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని ఇస్తామని యూనిఫామ్, సబ్బులు, కొబ్బరి నూనె, చీపురు పారలు, గంపలు ఐడి కార్డ్స్, ఇతర సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు కల్పించకపోవడం చాలా దారుణం అని అన్నారు కార్మికులకు పని దగ్గర ప్రమాదం జరుగుతే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నాడు. ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ అధికారులు నెల నెల వేతనాలు కార్మికులకు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మున్సి పల్ యూనియన్ నాయకులు సువర్ణ, లక్ష్మణ్ యాదగిరి, రాజేష్, వీరమని లక్ష్మి, షామి, నరసింహ సునీత, మంజుల, అల వేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలి




**సంగారెడ్డి , ఫిబ్రవరి 9 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశం సంగారెడ్డిలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా పటాన్ చేరుకు చెందిన బెజుగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చీకోటి దయాకర్ (సంగారెడ్డి ), కోశాధికారిగా మాసానిపల్లి మల్లికార్జున్ ( జోగిపేట), అదనపు ప్రధాన కార్యదర్శిగా పుల్లూరి ప్రకాష్ (సంగారెడ్డి) ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ హాజరై మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ వ్యవహరించారు. సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్, తాజా మాజీ అధ్యక్షులు మునిగల మనిక్ ప్రభు, పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, కార్యదర్శి నామ భాస్కర్ పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ

**సదాశివపేట, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని పులిమామిడి రాజు నివాసానికి శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమము నుండి శ్రీశ్రీ108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ విచ్చేసి శ్రీశైలంలో జరిగేటటువంటి శ్రీ నరసింహ సరస్వతి స్వాములు శివునిలో ఐక్యమైన దినోత్సవ శోభాయాత్ర ,మహా మృత్యుంజయ, లక్ష జపయజ్ఞంనకు సంబంధించిన కరపత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి మమత, మనోజ్, పూజారులు శ్రీశైలం, వీరేష్ , రాగం అనిల్, ఆనంద్, తాలెల్మ రాము, అఖిల్, సోమశంకర్ , పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



# వారాహీ బంక్వెట్ హాల్ ప్రారంభం



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9 సిరి న్యూస్:** నారాయణఖేడ్ మున్సిపాల్ పట్టణంలో ఖేడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సువర్ణ షెట్కర్ నిర్మించిన నూతన వారాహి బంక్వెట్ హాల్ ప్రారంభోత్సవంలో మాజీ శాసనసభ్యులు యం భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతోపాటు మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,మాజీ కౌన్సిలర్ అభిషేక్ శెట్కర్,ముజామిల్ పట్టణ పార్టీ అధ్యక్షులు, నగేష్ సెట్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యకల గోపాల్, మాజీ సర్పంచ్ సంగప్ప, అడ్వకేట్ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతికి హాజరుకావాలి

## మీడియా సభ్యులకు ఆహ్వానం అందించిన ఉత్సవ కమిటీ సభ్యులు



**చేగుంట, ఫిబ్రవరి 9, సిరి న్యూస్ :**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 14న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రింట్ & మీడియా సభ్యులకు ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బద్య నాయక్, మీడియా సభ్యులు మొజామిల్, నాగార్జున, చిక్కుడు మహేష్, అన్నం ఆంజనేయులు, చౌదరి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ స్వామిని దర్శించుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్):** ఆదివారం నాడు పండరీపూర్ లో రుక్మిణి పాండురంగ స్వామిని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతిష్ఠాపన మహోత్సవం



**అందోల్, ఫిబ్రవరి 9 సిరి న్యూస్ :** జోగిపేటలో కేతకీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణ విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శ్రీ శ్రీ మదవానంద స్వామి వారి దివ్య ఆశీస్సులతో చిదిరే క్రిష్ణ మూర్తి పంతులు గారి నేతృత్వంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య , కురుమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం స్వామీ వార్ల విగ్రహాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి నాగభూషణం, చాపల వెంకటేశం, సురేందర్ గౌడ్, పిట్ల లక్ష్మణ్, సురోత్తం రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు ఈ అభిషేకం కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు.

# ఆక్సిజన్ జిమ్ సెంటర్ ప్రారంభం

## హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**చేగుంట, ఫిబ్రవరి 9, సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంటలో నూతన ఆక్సిజన్ జిమ్ సెంటర్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. కార్యక్రమానికి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# నల్తూరు మల్లన్న జాతరకు ఆహ్వానం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 9, సిరి న్యూస్:** జిన్నారం మండలంలోని నల్తూరు గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంకు సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. ఈనెల 11 నుంచి 13 వరకు యాదవ సంఘం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతరను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు భీమ్ రావు, యాదవ సంఘం పెద్దలు గొల్ల పెద్ద పాండు యాదవ్, శంకరయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, దుర్గయ్య యాదవ్, రాజు యాదవ్, బాలేష్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాశీవిశ్వనాథుని దర్శించుకున్న పీసీసీ సభ్యులు శ్రీనివాస్



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9 సిరి న్యూస్:** ఉత్తరప్రదేశ్ లోని వారణాసి లో గాల ప్రవిత గంగనాది పశ్చిమ ఒడ్డునా ఉన్న శివాలయం అత్యంత పవిత్రమైన పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన కాశి విశ్వనాధుని పీసీసీ సభ్యులు క శ్రీనివాస్, దర్శించుకొని గంగ హారతి కార్యక్రమం లో పాల్గొన్నారు. వారితో పాటు నాగల్ గిద్ద, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, శివకుమార్, కొండల్ రెడ్డి, రాజిరెడ్డి, సంగమేష్ పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి




**గజ్వేల్, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్) :** ఈ నెల 21, 22 వ తేదీన సిద్దిపేట పట్టణం లో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా 6వ జిల్లా మహాసభలు 2025 జయ ప్రదం చేయాలని గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కోరారు. జిల్లాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతి పోరాటాలు నిర్వహిస్తు న్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ సంఘం స్కాలర్షిప్ లు,ఫీజు రీయింబర్స్మెంట్ అధిక ఫీజులు అరికట్టాలని ప్రభుత్వం విద్యా వ్యవ స్థను పరిరక్షించాలని అన్నారు. నాణ్యమైన విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాలు చేస్తుందని, ఈ మహాసభలలో విద్యావంతులు, మేధావులు, విద్యార్థి ప్రతిని ధులతో సమస్యలపై చర్చలు జరిపి భవిష్య త్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందిం చుకోవడం జరుగుతుంది తెలిపారు.కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ కలసి ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివి జన్ నాయకులు అభికృష్ణ, వంశీ, అరుణ్ కుమార్, దాసరి వికాస్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ నగర్ కాలనీగా నామకరణం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 9, సిరి న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని రామ్ నగర్ కాలనీ పోయే దారిలో గల కాలనీకి గతంలో ఏ పేరు ఉండేది కాదు. దానికి నూతనంగా శ్రీకృష్ణ నగర్ కాలనీగా ప్రజలు నామకరణం చేశారు. ప్రస్తుతం ఆ కాలనీకి అందరి కాలనీ ప్రజల అభిప్రాయం మేరకు శ్రీకృష్ణ నగర్ కాలనీగా నామకరణం చేస్తూ ఆదివారం నాడు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, జల్లిపల్లి బ్రహ్మం, గోమ్మనియాదాకిషన్, బండాల భాషయ్య, డాక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివ మహా పడి పూజ

**సదాశివపేట, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్):** సదాశి వపేటలో ఆదివారం నాడు ద్వాదశ జ్యోతరిలింగ శివ మహా పడి పూజ శ్రీ శివ పంచముఖి హనుమాన్ మందిరంలో ఘనంగా చేయడం జరిగింది. ఉదయంఋద్రఅభిషేకం,పలు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహా పడిపూజకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహా పడిపూజ అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గురుస్వా ములు పంచలింగాల హనుమాన్, సురేష్, యాద గిరి, పోల సతీష్‌కుమార్, శేఖర్, సంగమేష్, శ్రీకాంత్, అనిల్, గంగాధర్, నవీన్, హరీష్, నాగరాజ్ స్వాము లు, భక్తులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడిగా నరేష్

- **45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం**



**గజ్వేల్, ఫిబ్రవరి 9(సిరి న్యూస్):** అంబే ద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూ రి నరేష్ కుమార్ విజయం సాధించడం జరిగింది. ఆదివారం రోజు ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికల్లో ఇద్దరు వ్యక్తులు పోటీ చేయగా గూడూరి నరేష్ కుమార్ 45 ఓట్ల తేడాతో గెలుపొం దారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి రాములు, వార్డ్ నెంబర్లు రాజు, బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీకాంత్, కరు ణాకర్, బాబు, రాజు, ప్రవీణ్ కుమార్, మా జీ అధ్యక్షులు రాజు, దుర్గయ్య, తాజా మాజీ అధ్యక్షుడు కరుణాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లికార్జునస్వామి కళ్యాణం



**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 9 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారంలోని మల్లికార్జున స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ ధర్మకర్తలు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వి చంద్రారెడ్డి, మాధవ రెడ్డి హనుమంత రెడ్డి తదితర కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు.

హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇసుక బావి కుటుంబం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి జాతరను నిర్వహిస్తామని అదేవిధంగా ఈ సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని ప్రతి ఒక్కరూ తీర్థ ప్రసాదాలు స్వీకరించి మల్లికార్జున స్వామీ ఆశీస్సులు పొందాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఉద్యమ నేతను గెలిపించాలి



**గజ్వేల్, ఫిబ్రవరి 9(సిరి న్యూస్) :** కరీంనగర్, నిజామాబాద్,అదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై అశోక్ కుమార్ ని గెలిపించాలని టి పి టి ఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జల్లల శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్ కోరారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ లోని లక్ష్మీప్రసన్న, సిరి ఎన్క్లేవ్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అశోక్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వలి అహమ్మద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసీలో అశోక్ కుమార్ ప్రముఖ పాత్ర వహించారని ఉమ్మడి మెదక్ జిల్లాలోని డీఎస్సీ లలో జరిగిన పొరపాట్లను అధికారుల చేత సరిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించారని, విద్యా పరిరక్షణకు అశోక్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సత్యనారాయణ, రామచంద్రం, టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు రామచంద్రం, రాజులు, పంబాల ఎల్లయ్య, ఎన్ శంకర్, జోన్ పరిధిలోని మండలాల అధ్యక్షులు నాగరాజు, గోవర్ధన్ రెడ్డి, పర్వతం నరసయ్య, అక్కారం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ వెంకటయ్య, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం




**• 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న 2003 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 9 ( సిరి న్యూస్):** కొండాపూర్ మండలం లోని అనంత సాగర్ లోని సత్య వివాహా వేదిక లో 22వ సంతాల 2002-2003 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన కొండాపూర్ మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను పనిచేసిన పాఠశాలలో విద్యార్థులంతా 22 ఏళ్ల తర్వాత అనంత సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలాలో 2002-2003 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు ఒకే చోట కలవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని తమ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయ ప్రేమతో పలకరించుకున్నారు మధుర జ్ఞాపకాలతో మైమరిచారు .తమ స్కూల్ డేస్ జ్ఞాపకాలతో చిన్న పిల్లల్లా మారి పాటలకు గెంతులేసి ఆనందంలో మునిగి తేలారు.

తమకు చదువులు చెప్పిన గురువులకు శాలువాలతో పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ భూషణం, రవి, మానయ్య, ఆనందం, కృష్ణయ్య, వినోద్, చంద్రయ్య,బక్కయ్య, అశోక్, ఆగమయ్యా, పూర్వ విద్యార్థు లు పాల్గొన్నారు .

# నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్):** మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితనమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ప్రత్యేక పూజల్లో ఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, అమ్మవారి తీర్థప్రసాదాలు,అందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, అడ్వకేట్ లక్ష్మణ్ రావు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**శివంపేట్, ఫిబ్రవరి 9 ( సిరి న్యూస్ ):** శివంపేట్ మండల దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న నాయకుడు ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గొల్ల లింగం, గడ్డం వెంకట్ రాములు, గొల్ల దుర్గయ్య దంతాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజల మరియు సీవీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మెదక్ జిల్లా నూతన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్‌కు సన్మానం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 9, (సిరి న్యూస్):** మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా వోల్దాస్ మల్లేష్ గౌడ్ ను రాష్ట్ర నాయకత్వం నియమించగా జిల్లా పార్టీ కార్యాలయంలో వెల్దుర్తి మాజీ బిజెపి మండల అధ్యక్షుడు కోదండ శేఖర్ గౌడ్ , బీజేవైఎం అధ్యక్షుడు నవీన్ పటేల్ వెల్దుర్తి మాజీ ఉప సర్పంచ్ కర్ర వెంకటేశం ముదిరాజ్, ఆరెగూడెం గ్రామ బిజెపి నాయకుడు కుస్తీ బాలకిషన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం మండల మాజీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రజా సమస్యలపై పోరాడటానికి మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా రాబోయే స్థానికతో ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు దిశగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎమ్మెల్యే రోహిత్ కి సేవాలాల్ జయంతి వేడుకలకు ఆహ్వానం



**చేగుంట, ఫిబ్రవరి 9 , సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 14న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌కి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రం అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బద్య నాయక్,సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిని కలిసిన జిల్లా నాయకులు




**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్) :**జిల్లా ఏఐటీయూసీ నాయకులు ఆనంద్,చిరంజీవి రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నంను కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ పోరాటం చేస్తుందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాండు పాల్గొన్నారు.

## సిమెంటు బెంచీలు ఏర్పాటు



**చేగుంట, ఫిబ్రవరి 9 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీ లింగమయ్య విగ్రహం వద్ద ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి కాలనీవాసుల కోరిక మేరకు రెండు సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు అయిత పరంజ్యోతి కి ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు, సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాముల, సిరిగోజి నరసింహులు, కర్నరాములు, సిరిగోజి స్టాలిన్ నర్సింలు, సిరిగోజి సత్యనారాయణ, సిరిగోజి రమేష్, సిరిగోజి దుర్గయ్య, సిరిగోజి రవి,, సోమ అనిల్, లుక్క సంతోష్, కళ్యాణ్, కర్నే సత్తెమ్మ, సిరిగోజి లక్ష్మి, రామ్ చరణ్, కార్తీక్, శివ తదితరులు ఉన్నారు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు

# 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కూడా కల్పించాలి
- కామారెడ్డి డిక్లరేషన్ తప్పకుండా అమలుచేయాలి
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్) :** జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీసీల కోసం పార్లమెంట్లో గళం ఎత్తుతుంటే సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగణన దేశంలోనే ఆదర్శంగా ఉంటుందని రాహుల్ గాంధీ నమ్మకం పెట్టుకుంటే వారి నమ్మకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ కాంగ్రెస్ ఆశలపై నీళ్లు చల్లారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కులగణనలో ఉద్దేశపూర్వకంగానే, 7 శాతం ఉన్న అగ్ర కులాల జనాభా 17 శాతం అని ఎక్కువగా చూపించారు, చట్ట వ్యతిరేకమైన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను క్రమబద్ధీకరణ కోసమే మోస పూరిత లెక్కలు చూపించారు. 2014లో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే, ప్రకారం 57 శాతం బీసీలు ఉన్నారన్నారు, శ్రీకృష్ణ కమిటీ నివేదికల ఆధారంగా బీసీలు 56 శాతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు అని చెప్పింది. బీహార్, కర్ణాటక అనేక సర్వేలు బీసీలను 60 శాతం పైగా తేల్చాయి. కానీ తెలంగాణా రాష్ట్రంలో రేవంత్ సర్కార్ మాత్రం బీసీలను 46 శాతంగా చూపించే ప్రయత్నం చేసింది. ఇందులో ఏదో కుట్ర జరుగుతోందని బీసీ ప్రజలు ఏకదాటి పైకివచ్చి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడాలన్నారు,ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిస్తే బాగుంటుంది,అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఈ కార్యక్రమంలో, ఓయూ జాక్ ఛైర్మెన్ పాలడుగు శ్రీనివాస్, నగిరి ప్రవీణ్ కుమార్, వంగర సిద్దార్థ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గణపతి బిక్కు మాత్రే మహరాజ్,రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరిత ముదిరాజ్, అంబాదాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దూదేకుల సోఫీ, మరియు నవాజ్, పి. సాయిలు, పి. పండరి గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది,

## నారాయణఖేడ్‌లో పార్టీలకు అతీతంగా పట్టభద్రుల సమావేశం



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్) :** ఖేడ్ సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నారాయణఖేడ్ పట్టభద్రులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ వెనకబడిన ప్రాంతానికి అధికంగా నిధులు కేటాయించి విద్య, వైద్యం వలసల నివారణ, చిన్న తరహా కంపెనీలు, నిరక్షరాస్యత నిర్మూలనకు అన్నిరంగాలలో సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే అన్ని రకాల శక్తి సామర్థ్యాలు ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామన్నరు.ఈ కార్యక్రమంలో బోయిని శ్రీనివాస్, దుర్గం సతీష్, రాము, దాసరి శ్రీనివాస్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గజ్వేల్, ఫిబ్రవరి 9(సిరి న్యూస్):** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం తొగుట మండలం వేములఘాట్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 2004 - 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, దాదాపు 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకొని, కష్ట సుఖాలను పంచుకున్నారు, చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రామాయంపేట ఫిబ్రవరి 9 (సిరి న్యూస్):** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2010-11 పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.పదేళ్ల క్రితం విడిపోయిన విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. తమలో తామకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఒకరికొకరం అందరం కలిసి సహాయం చేసుకుంటామని విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటెశ్వర్ రావు,టీచర్లు సాయి రెడ్డి , పరమేశ్వర్,నాగచందర్,అప్పాజి తో పాటు పలువురు టీచర్లను సన్మానించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**శివంపేట్ ఫిబ్రవరి 9 (సిరి న్యూస్ ):** శివంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన నీరుడు రవి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మృతుని భార్య మంజులకు గూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం చేసారు.ఈ కార్యక్రమంలో పెద్ద నరసింహులు చిన్న నరసింహులు పాల్గొన్నారు.



# పేదలకే భూమి దక్కాలి

**సీపీఎం నాయకులు మల్లేశం**

**కాసాల భూమిపై స్పందించిన సీపీఎం**






హత్నూర, ఫిబ్రవరి 9(సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలోని సర్కారు జాగా కాపాడేందుకు సిపిఎం పార్టీ స్పందించింది. ఈ భూమి కబ్జాకు గురవుతున్న విషయంలో సిరి దినపత్రిక పలు కథనాలను ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో పేదలకు న్యాయం జరగాలని సిపిఎం పార్టీ నాయకులు మల్లేశం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. హత్నూర మండలం కాసాల పరిధిలోని 336 సర్వే నంబరులోని 2007 సంవత్సరంలో గ్రామ ప్రజలు ఇందులో స్థలాలు కావాలని పెద్ద ఎత్తున పోరాటం చేశారని తెలిపారు. ఆ సందర్భంలో ప్రభుత్వ భూమి అని చెప్పి అక్కడ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ మధ్యకాలంలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని తెలిపారు. 2007-2008 రికార్డ్ ప్రకారం వాళ్ళందరికీ ఆ భూమిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇవ్వకపోతే తహసిల్దార్ కార్యాలయం ముందు, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని మల్లేశం హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కూడా అధికారులు చూస్తూ ఊరుకోవడం సరైంది కాదన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని, ప్రభుత్వ సూచిక బోర్డు కూడా ఏర్పాటు చేయాలన్నారు.



# చెరువు ఒక్కటే.. రెండు రకాల పంటలు!

- సిరులు పండిస్తున్న తుర్కపల్లి పటేల్ చెరువు
- చెరువు అంతా పట్టా భూమి
- ముంపు భూముల్లో ఆరుతడి పంటలు
- నీళ్లుంటే కొందరికి.. నీళ్ళు లేకుంటే మరికొందరికి ఆదాయం

**చెరువు నిండితే రైతులకు ఆనందమే...కానీ ఓ గ్రామంలో చెరువు ఎండితే కొందరు రైతులకు ఆనందం.. ఒకే చెరువుపై రెండు రకాల రైతులు పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. ఎక్కడైనా చెరువు శిఖం భూమి ఉంటుంది.. కానీ ఇక్కడ చెరువంతా పట్టా భూమి.. ఈ చెరువు నిండి అలుగు పారితే నాలుగు చెరువులు నిండుతాయి.. ఆ చెరువు పేరే పటేల్ చెరువు. ఈ చెరువు వల్ల రెండు రకాల రైతుల బతుకుదెరువుకు కల్పతరువుగా మారింది.. చెరువు ఒక్కటే కానీ ఇద్దరు రైతులను కాపాడుతోంది.. పటేల్ చెరువుపై సిరి ప్రత్యేక కథనం.**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 9(సిరిన్యూస్)** నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఉంది పటేల్చెరువు. ఈ గ్రామానికి ఐదు గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి. అందులో మొదటిది పటేల్ చెరువు. ఈ చెరువు నిండి అలుగు పారడంతో పెద్దమ్మకుంట, పెరుమండ్ల కుంట, తుర్కక చెరువు, ఆకుల బసాయి కుంటలు నిండుతాయి. ఎండిపోవడంలో కూడా పటేల్ చెరువు ముందు వరుసలో ఉంటుంది. ఇదే ఈ గ్రామ రైతులకు మంచి అవకాశంగా మారింది. గ్రామానికి చెందిన భూపాల్రెడ్డి అనే రైతుకు పటేల్ చెరువులో సొంతంగా 10 ఎకరాలు ఉండగా, మిగతా 20 ఎకరాలు కౌలుకు తీసుకొని మొత్తం 30 ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నారు. 20 ఎకరాలు వేరే రైతులు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు.

అయితే పటేల్ చెరువు ఆయకట్టు కింద ఉన్న రైతులు చెరువు ఎప్పుడు నిండుతుందా పంట వేస్తామా అని ఎదురుచూస్తారు. కానీ ఈ చెరువులో ఉన్న రైతులు మాత్రం చెరువు ఎప్పుడు ఎండుతుందా అని ఎదురు చూస్తారు. ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు వేరు.. చెరువు పైన ముంపులో ఉన్న రైతులు వేరు. ఎక్కడైనా చెరువులో శిఖం భూమి ఉంటుంది. కానీ ఇక్కడ అలా కాదు. చెరువులో కూడా కట్ట వరకు పట్టా భూమే ఉంది. చెరువు మాత్రం ఒకటే ఇద్దరు రైతులను కాపాడుతుంది. అయితే చెరువు ఎండిపోవడం, నిండడం రైతులకు మంచి అవకాశంగా మారింది. ఈ చెరువులో నీళ్లు మొత్తం వెళ్ళిపోగానే రైతులు శనగ, జొన్న, తెల్ల కుసుమ, గోధుమ, దోస పంటలు పండిస్తున్నారు. ఈ చెరువులో నీరు పూర్తి స్థాయిలో తగ్గిపోవడంతో ఇందులో ఉన్న పదిమంది రైతులకు చెందిన పట్టా భూమి ఉండడంతో 50 ఎకరాలలో సిరుల పంటలు పండిస్తున్నారు. వీరికి వర్షాకాలం చెరువు నిండిపోవడంతో ఇందులో ఏ పంట వేయడానికి అవకాశం లేకుండా పోతుంది. ఇప్పుడు యాసంగి నీళ్లు తగ్గిపోగానే ఈ పంటలను సాగు చేసి మంచి ఆదాయం పొందుతున్నారు. ఈ భూమి మంచి సారవంతమైన రేగడి భూమి కావడంతో రైతులకు మంచిగా కలిసి వస్తోంది. ఈ ముంపు భూమిలో నుండి ఎవరైనా మట్టిని ట్రాక్టర్లలో బయటికి తరలిస్తామంటే ఈ రైతులు వారి పట్టా భూమి కావడంతో ఎవరికి మట్టిని తరలించరు. ఇందులో మంచి రేగడి మట్టి ఉండడంతో ఈ స్వల్పకాలిక పంటలను ఎంచుకొని మంచి లాభాలు గడిస్తున్నారు. నీరు అవసరం లేకుండా మంచు, తేమ, గాలికే పండే ఈ పంటల వైపు రైతులు ముగ్గు చూపుతున్నారు. కొంత జొన్న, కుసుమ, గోధుమ, దోస పంటను వేయగా 80% శనిగ పంటను రైతులు సాగు చేస్తున్నారు. కేవలం మంచు తేమతో ఈ పంట చేతికి వస్తుండడంతో రైతులు ఈ పంట సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఏది ఏమైనా ఈ చెరువులో రైతులు సిరుల పంటలు పండించి మంచి లాభాలు పొందుతున్నారు.

